విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

టెన్నికాయిట్ రా జట్టుకు స్థానిక విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర- గూడూరు: మల్లవోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికల జూనియర్ కళాశాల ఆవరణలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్ జీ ఎఫ్ ఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి కృష్ణాజిల్లా స్థాయి టెన్నికాయిట్ అండర్ 14, అండర్ 17, విభాగాల్లో స్థానిక పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. అండర్ -14 విభాగంలో డి. రమ్య, అండర్-17, విభాగంలో పి. త్రినాథ్, పి. అలేఖ్య, ఆర్ .దేవి పల్లవి లు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. విద్యార్థులు, పీ ఈ టీ సిద్దినేని. శ్రీనివాసరావు, మురళి లను హెచ్ఎం వెంట్రపాటి .పాండురంగారావు, తోటి ఉపాధ్యాయులు అభినందించారు.

సీఎం సభలో మహిళలకు అవమానం
- మహిళల చున్నీలు తీయించడం దారుణం

విలేకర్లుతో మాట్లాడుతున్న తెలుగు మహిళలు

విశాలాంధ్ర - గుడివాడ : నిన్న జరిగిన సీఎం సభలో మహిళలకు తీవ్ర అవమానం జరిగిందని వెంటనే తెలుగు మహిళలకు ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని పట్టణ తెలుగు మహిళ అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నిన్న నరసాపురంలో జరిగి ముఖ్యమంత్రి సభలో నల్ల చున్నీలు వేసుకున్న వారిని పోలీసులు చున్నీలు తీయించడం హేయమైన చర్య అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌కు నలుపు అంటే ఎందుకు భయం, నీవు సక్రమ పాలన అందిస్తే నలుపుకు బయపడవలసిపనే ఉండేది కాదన్నారు. మహిళను నిన్న సభలో నల్ల చున్నీలు వేసుకున్న వారిందరి చున్నీలు తీయించడం చూస్తుంటే మహిళ పట్ల మీ ప్రభుత్వానికి ఎంత గౌరవం ఉందో అర్థం అవుతుందన్నారు. వెంటనే ముఖ్యమంత్రి మహిళలకు క్షమాపన చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలుగు మహిళలు సిరిపురపు తులసిరాణి, మాదాల సునీత, బంట్టు రోజా, వేమూరి సుజాత, తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడి సచివాలయంలో వైద్య పరీక్షలు

పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

విశాలాంధ్ర- కూచిపూడి : మొవ్వ పి.హెచ్.సి. పరిధిలోని కూచిపూడి సచివా లయంలో గల కూచిపూడి, బార్లపూడి గ్రామాలలో మంగళవారం డాక్టర్ వైయస్సార్ హెల్త్ క్లినిక్ ద్వారా 51 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కూచిపూడిసబ్ సెంటర్లో, బార్లపూడి అంగన్వాడీ కేంద్రంలో ఈ పరీక్షలను పి.హెచ్.సి వైద్యురాలు డాక్టర్ సిహెచ్ రాజేశ్వరి, 104 సంచార వైద్యశాల వైద్యురాలు డాక్టర్. జె.అనిత వివిధ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం డి .వసుంధర, 104 డిఈఓ కైల కోమలి, ఆరోగ్య కార్యకర్త కే రామాంజనేయులు, ఆశ వర్కర్స్ విజయలక్ష్మి, శ్యామల, పద్మజ, జశాంక, ఎం ఎల్ హెచ్ ఓ.కే. దివ్య ఈ పరీక్షల్లో పాల్గొన్నారు.

కూచిపూడి రామలింగేశ్వరునికి లక్ష బిల్వార్చన

బిల్వార్చనకు ఊరేగింపుగా బయలుదేరిన అగ్రహారీకులు

విశాలాంధ్ర-కూచిపూడి : మాస శివరాత్రి సందర్భంగా మంగళవారం కూచిపూడి లోని శ్రీ గంగా బాలాత్రిపురసుందరీ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో లక్ష పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభి .షేకం, నిర్వహించారు. దేవాలయ ధర్మకర్తల మండలి పర్యవేక్షణలో ఈ పూజలను వశిస్టులు చింతలపాటి రామకృష్ణ మాస్టారు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ పూజలలో పాల్గొనటానికి కూచిపూడి, పరిసర గ్రామాల నుంచే కాకుండా విజయవాడ, హైదరాబాదు ప్రాంతాల నుంచి కూడా గ్రామస్తులు, బంధువులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా సువాసినిలు బాలమ్మ సన్నిధిలో కుంకుమ పూజాది వేడుకలు నిర్వహించారు.

చెస్‌లో డాక్టర్ కేకే ఆర్స్ గౌతమ్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - గుడివాడ : ఈ నెల 20న విజయవాడలో జరిగిన గ్లోబల్ చెస్ ఆకాడమీ అధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి రోపెడ్ ఓపెన్ చెస్ టోర్నమెంట్ డా॥ కె.కె ఆర్స్ గౌతమ్ విద్యార్థులు పలు విభాగలలో పలు బహుమతుల సాధించడం అభినందనీయమాని పాఠశాల ప్రిన్సిపల్స్ ఎం.సత్యరామ్, జ్యోతిలు తెలిపారు. మంగళవారం స్థానిక పాఠశాలలో అయన మాట్లాడుతూ చెస్‌లో అండర్ 16విభాగంలో జె.ధన్‌రాజ్ ప్రథమ, ఎన్.సి సునీల్‌రెడ్డి ద్వితీయ, పి.స్వరాంకిత్ తృతీయస్థానంలో నిలవడం అభినందనీమన్నారు. ఓపెన్ విభాగంలో ఎం.దీవీన్, వి.శరత్‌తేజ, ఎల్.లలిత్‌సాయి, కె.చైత్రకృష్ణలు బహుమతులు సాధించడ గొప్ప విషయమన్నారు. ఈకార్యర్కమంలో కోచ్ వి.స్వర్ణలత, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

నేను అవినీతికి పాల్పడలేదు: బత్తుల సురేష్

విశాలాంధ్ర- గన్నవరం : గన్నవరం లోని మత్స్యకార సంఘంలో ప్రెసిడెంట్ బత్తుల సురేష్అవినీతి కి పాల్పడ్డారని కొందరు సభ్యులు మంగళవారం గన్నవరం ఎస్సీ కాలనీలో సంఘం కార్యాలయం విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు.సంఘ సభ్యులు మాట్లాడుతూ 78 లక్షలు గోల్ మాల్ చేశాడని అన్నారు.దీనిపై స్పందించిన బత్తుల సురేష్ గన్నవరం లోని ప్రెస్ కార్యాలయం లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేను విధులు చేపట్టిన నాటి నుంచి సభ్యులకు సమన్యాయం చేశానని,సంఘం ద్వారా వచ్చిన ప్రతి ఒక్క రూపాయికూడా అందరికీ తెలియపరిచానని అన్నారు.సంఘం ఉన్న సభ్యులు 60 మంది కాదని 126 మంది ఉన్నారని అన్నారు.నేను చేసిన మంచి పనుల వల్లే సభ్యులు అందరూ నన్ను ఏకగ్రవంగా ఎన్నుకున్నారని అన్నారు.నాపై కొందరు అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్ నల్లమోతు ఆశీర్వాదం,తిరువీధి భిక్షాలు, సభ్యులు కలపాల యేసు,లాం జయపాల్,పొలిమేర మధుబాబు,నిడమర్తి రాంబాబు,సాయెల రవి, భత్తుల రమేష్,తదితరులు పాల్గొన్నారు.

మాటల్లో కాదు.. చేతల్లో అభివృద్ధి
మంత్రి జోగి రమేష్

విశాలాంధ్ర-పెడన : సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధిని మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపెడుతున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ మంగళవారం అన్నారు. పెడన మున్సి పాలిటీలోని పలు వార్డుల్లో ఇటీవల గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం విజయవంతంగా పూర్తి కావడంతో ప్రభుత్వం నుండి మంజూరైన 80 లక్షల రూపా యలు నిధులతో 1,6,8,9, సచివాలయాల పరిధిలో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాల పనులకు మంగళవారం రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం ద్వారా లబ్ధిదారులకు అందుతున్న సంక్షేమ పథకాల వివరాలను తెలియపరచడంతోపాటు సమస్యలను ఈ కార్యక్రమంలో గుర్తించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాటలతో మభ్య పెట్టకుండా చేతల ద్వారా చేసి చూపెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పెడన మున్సి పల్ చైర్‌పర్సన్ బళ్ళ. జ్ఞాన లింగ జోష్నారాణి, వైస్ చైర్మన్ మహమ్మద్ ఖాజా, మున్సిపల్ కమిషనర్ మల్లవరపు అం జయ్య, పట్టణ పార్టీ అధ్యక్షుడు బందారు మల్లికార్జున రావు కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు ఉట్ల వాసుదేవరావు, వార్ల ప్రసాద్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో మడ అడవుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు

పులిగడ్డ నర్సరీని పరిశీలిస్తున్న ఫారెస్ట్ అధికారులు

విశాలాంధ్ర-అవనిగడ్డ : కృష్ణాజిల్లాలో మడ అడవుల పెంపకానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నదీ తీర ప్రాంత గ్రామాలు ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన తరుణంలో ప్రజలు ఏలాంటి ఇబ్బందులు లేకుండా సురక్షిత ప్రాంతాలకు చేరేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా అటవీశాఖాధికారి రాజశేఖరరావు తెలిపారు. మండల పరిధిలోని పులిగడ్డ ఇరిగేషన్ కార్యాలయం చెంతన అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీని మంగళవారం ఆయన పరిశీలించారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీ త్యాలు సంభవించిన తరుణంలో మడ అడవులు లేని కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా తీర ప్రాంత గ్రామాల్లో మడ అడవుల పెంపకానికి ప్రత్యేక ప్రాధాన్యతనివ్వనున్నట్లు తెలిపారు. పులిగడ్డ నర్సరీలో వివిధ మొక్కలు రానున్నాయని, త్వరలో ప్రధాన రహదారితోపాటు పలు ప్రాంతాల్లో మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్.ఆర్.ఓ షరీఫ్, డివైఆర్వో ఏ.ఎల్.అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

వంశీకి బైబై చెప్పేందుకు గన్నవరం ఓటర్లు సిద్ధం
-బచ్చుల అర్జునుడు

విశాలాంధ్ర- గన్నవరం : ఉంగుటూరు మండలం వెల్దిపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ గ్రామ చైతన్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిధిగా హాజరైన శాసనమండలి సభ్యుడు మరియు టీడీపి ఇన్‌చార్జ్ బచ్చుల అర్జునుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ కాస్తఅరాచకప్రదేశ్" గా మారింది.ప్రజల్లో నీకుఅంత ఆదరణే ఉంటే, రోడ్లకు ఇరువైపులా బారికేడ్లు, వేలాదిపోలీసులు ఎందుకు. జగన్ రెడ్డి పాలనలో ఏంఖర్మ-ఆంధ్రప్రదేశ్ కి" అంటున్న ఆర్భీఐ తాజానివేదిక.చంద్రబాబునాయుడు రాష్ట్రంలోని ఏమారుమూల ప్రాంతానికి వెళ్లినా అక్కడ కనిపిస్తోన్న జనసునామీలే అందుకు కారణమని ఎద్దేవాచేశారు. చరిత్రలో ఎన్నడూ చూడనంతజనం కర్నూలులో చంద్రబాబునాయుడి పర్యటనకువచ్చారు. సైకో సీఎం బాదుడుతట్టుకోలేకనే ప్రజలంతా ఏం ఖర్మ-ఈ రాష్ట్రానికి అంటూ మనోవేదనతో, గతంలో చంద్రబాబునాయుడి గారి సుపరిపాలన గుర్తుచేసుకొని తిరిగి ఆయనముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి మంచిరోజులు వస్తాయన్న ప్రగాఢవిశ్వాసంతోనే టీడీపీఅధినేతకు ఘననీరాజనాలు పలుకుతున్నారని అర్థమవుతోంది అని తెలిపారు ముఖ్యమంత్రి, వైసీపీనేతలు చెప్పే అబద్ధాలువినలేక జనంపరుగులు పెడుతున్నారు. ఏవర్గంవారిని పలకరించినా అందరినోటా ఒకటేమాట 'ఇదేంఖర్మ-మనరాష్ట్రానికి'. జగన్మోహన్ రెడ్డి కి బైబై చెప్పడానికి జనం సిద్ధంగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆరుమళ్ళ వెంకట కృష్ణారెడ్డి ,ప్రధాన కార్యదర్శి ఆళ్ళ హనుక్, నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షుడు తాటిపాముల నాగయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు బొకినాల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పరిటాల విష్ణు వర్ధనరావు కలపాల పవన్ కుమార్ కాట్రగడ్డ వెంకట సత్య ప్రసాద్ మట్ట క్రాంతి కుమార్ పరిటాల కృష్ణ మోహన్ కడియాల ఉమా మహేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

నరసింహ స్వామికి విశేష పూజలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : కార్తీక బహుళ చతుర్దశి స్వాతి నక్షత్ర పర్వదినం సందర్భంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి ప్రీతికరమైన మంగళవారం స్వామివారికి విశేష అభిషేకాలు ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి కమ్మిలి అశ్విని కుటుంబ సభ్యులు తెల్లవారుజామునే పంచామృతాలతో అభిషేకములు నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు ఈ సందర్భంగా స్వామివారికి విష్ణు సహస్రనామాలతో అర్చనలు నిర్వహించారు. అర్చక స్వామి దీవి నరసింహ మూర్తి ప్రత్యేక పూజలు చేయగా ఆలయ ధర్మకర్త శ్రీ హరి బాబు అవసరమైన ఏర్పాట్లను చేశారు.

ఎమ్మెల్యే మాతృమూర్తికి మంత్రి అంబటి మాజీ మంత్రి పేర్ని నివాళి

విశాలాంధ్ర-అవనిగడ్డ : స్థానిక శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు మాతృమూర్తి భారతమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమం మంగళవారం ఎమ్మెల్యే నివాసం వద్ద జరిగింది. భారీ నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు, మాజీ మంత్రి మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని వెంకటరామయ్య (నాని) ,జిల్లా ఎస్పీ జాషువా ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, ఏపీ ఎంఎస్ ఎంఈ చైర్మన్ వంకా రవీంద్రనాథ్ లు భారతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా 34 మంది పారిశుధ్య కార్మికులకు ఎమ్మెల్యే సింహాద్రి సతీమణి కెప్టెన్ లక్ష్మి తనయుడు వికాస్ దంపతులు నూతన వస్త్రాలను అందజేశారు.

రౌడీషీటర్లు ఉన్న పార్టీ వైసీపినే : సందు పవన్

మాట్లాడుతున్న జనసేన నాయకులు

విశాలాంధ్ర - గుడివాడ : ముఖ్యమంత్రి జగన్‌మోహన రెడ్డి జనసేనపార్టీ రౌడీల పార్టీగా మాట్లాడడం సిగ్గు చేటాని, గుడివాడలో వైసీపీ నాయకులే రౌడీషీటర్లుతో దందాలు చేయిస్తుంటే కనబడడం లేదని జనసేన నియోజకవర్గ నాయుకులు సందు పవన్, పాలంకి సారధిలు అన్నారు. మంగళవారం స్థానిక భాస్కర్‌థియోటర్ రోడ్డులోని పాలంకి సారధి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకుర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ రౌడీషీటర్లు ఉన్న ఏకైక పార్టీ వైసీపీనే అన్నారు. పోలీసులతో రౌడీలు మాదిరిగా ప్రజల పక్షన మాట్లాడుతున్న ప్రతిపక్ష పార్టీల నాయకులను అరెస్టులు చేస్తున్న ముఖ్యమంత్రి ప్రజలను తపుదోవ పట్టేల మాట్లాడం హాస్యస్పందంగా ఉందన్నారు. గుడివాడలో 1000 మంది టిట్కో గృహల లబ్ధిదారులను ఏవిందంగా ఇబ్బందులు గురిచేస్తునరో తెలుసున్నరు. మాజీ మంత్రి కొడాలి నాని మంత్రిగా ఉన్నప్పుడు గుప్పెడు మట్టి కూడ పోయిలేదని, అయన కూడ జనసేన పార్టీని విమర్శించడం సిగ్గుచేటన్నారు. ఈ సమావేశంలో నాయకులు అర్జా కృష్ణ, షేక్ మీరాషరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి కరాటే పోటీల్లో విశ్వభారతీ విద్యార్థికి స్వర్ణపతకం అభినందనీయం

విశాలాంధ్ర - గుడివాడ : ఇటీవల జరిగిన 3వ జాతీయ ఓపెన్ రేయాన్ రియో కరాటే ఛాంపియన్ షిప్‌లో విశ్వభారతీ విద్యార్థి ప్రథమ స్థానంలో నిలిచి స్వర్ణపతకం సాధించడం అభినందనీయమాని విశ్వభారతీ ఇంగ్లీషుమీడియం స్కూల్ చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ అన్నారు. మంగళవారం విశ్వభారతీ పాఠశాలలో 5వ తరగతి విద్యార్థిని పి.జోషిక కరాటే పోటీలలో స్వర్ణ పతకం సాధించినందుకు అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పొట్లూరి మాట్లాడుతూ ఇటివల తణుకులో జరిగిన 3వ జాతీయ కరాటే పోటీలలో తమ విద్యార్థి ప్రధమస్థానంలో నిలిచి స్వర్ణపతకం సాధించడం గొప్ప విషయమన్నారు. చిన్నారి జోషిక మర్నీపోటిలలో పాల్గొన్ని పలు పతకలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదుండ్రుల పాల్గొన్నారు.

ప్రతిభా పోటీల్లో త్రివేణి విద్యార్థుల ప్రతిభ

బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

విశాలాంధ్ర - గుడివాడ : స్థానిక షా గులాబ్ చంద్ జీవావత్ ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను భాగంగా వ్యాసరచన, వక్తిత్వం, క్విజ్, దేశభక్తి, చిత్రలేఖనం తదితర పోటిలలో త్రివేణి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు వివిధ విభాగలలో జరిగిన పోటీలలో ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ ఎస్. శివశంకర్ తెలిపారు. మంగళవారం స్థానిక త్రివేణి పబ్లిబ్ స్కూల్‌లో విద్యార్థులను అభినందించే కార్యక్రమాని నిర్వహించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా పోటీల్లో విశ్వభారతీ విద్యార్థులు ప్రతిభ

బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

విశాలాంధ్ర - గుడివాడ : స్థానిక షా గులాబ్ చంద్ జీవావత్ ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను భాగంగా వ్యాసరచన, వక్తిత్వం, క్విజ్, దేశభక్తి, చిత్రలేఖనం తదితర పోటిలలో విశ్వభారతీ ఇంగ్లీషు మీడియం విద్యార్థులు అన్ని విభాగలలో జరిగిన పోటీలలో ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించినట్లు పాఠశాల చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ తెలిపారు. మంగళవారం స్థానిక విశ్వభారతీ ఇంగ్లీషు మీడియంలో విద్యార్థులను అభినందించే కార్యక్రమాని నిర్వహించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యాలయ విద్యార్థులకు మానసిక ఒత్తిడిని తగ్గించి ఉత్తజాన్ని కల్గించే ఇటువంటి పోటిలు శారీరక, మానసిక పెరుగుదలకు దోహదపడతయన్నారు. విశ్వభారతీ విదార్థులు భవిష్యత్‌లో ఇంకెన్నో విజయలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన సీఎం జగన్

విశాలాంధ్ర- గన్నవరం : దేశంలోనే పార్టీలకు అతీతంగా అర్హుల యేన ప్రతి ఒక్కరికి సంక్షేమ పదాకలు అందించిన ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డి అని గన్నవారం ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ అన్నారు. మంగళవారం గన్నవరం సచివాలయం 1లో రాంనగర్ లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీమోహన్ మాట్లాడుతూ బీసీలకు రాష్టంలో పెద్ద పిటవేసి వారి రాజకీయ వేదుగుదలకు కురిజర్వేషన్ కల్పించారన్నారు.గడపగడపకు తిరుగుతూ వారి సమస్యలను అధికారులతో పరిష్కరిస్తూ ముందుకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో యంపీపీ అనగాని రవి వై యస్ యంపీపీ శివ నగరాజ కుమారి, జపిటిసి సభ్యులు అన్నవరపు ఎల్జిబెత్ రాణి, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చెర్మాన్ మన్నే సుందరావు, గన్నవరం వైస్ సర్పంచి పొలడుగు నాని,మండలవైసీపీ అధ్యక్షులు పడమట సురేష్,సర్పంచులు నిడమర్తి సౌజన్య, చేబ్రోలు లక్ష్మీ మోనిక, కొలుసు శిరీష్, సామాల ఆంజనేయులు, జలసూత్రం రామ్మోహనరావు, కొమ్మరాజు సుధీర్, రామ్మోహనరావు, అధికారులు సచివాలయం సిబ్బంది, యంపిటిసి సభ్యులు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణాలు వేగవంతం చేయండి

విశాలాంధ్ర- పెదపారుపూడి : ఇంటి నిర్మాణాలు వేగవంతం చేయాలని జిల్లా పరిషత్ సీఈవో జి. శ్రీనివా సరావు అన్నారు. మండలం లోని పెదపారుపూడి, వెంట్రప్రగడ తదితర గ్రామాల్లో ఆయన మంగళ వారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదపారుపూడి వైఎస్ ఆర్ కాలనీలో ఇంటి నిర్మా ణం పూర్తయిన ఇళ్లను ఆయన దర్శించి ఆ ఇంటి యజమా నులను, అందు కు సహకరించిన గృహ నిర్మాణ శాఖ అధికారులను అభినందించారు. ప్రతి గ్రామములో ప్రతి లేఅవుట్ ను ఈ రకంగా తీర్చిదిద్దాలని అందుకు ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టి. సీతామహాలక్ష్మి, హౌసింగ్ ఏఈ మల్లికార్జున్ రావు, పంచాయతీరాజ్ ఏ ఈ రంగారావు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

బందరు పోర్ట్ నిర్మాణంపై అధికారులతో చర్చ

విశాలాంధ్ర -పెడన : పెడన మార్కెట్ యార్డ్ కార్యా లయంలో మంగళ వారం రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి.రమేష్ మచిలీ పట్నం పోర్టు అభివృద్ధి అధికారులతో సమా వేశమయ్యారు. ఈ సమా వేశంలో భూ సేకరణ, పోర్టు కనెక్టివిటీ, రహదారులు, మ్యాపుల పరిశీలన , నిర్మాణ పనులు తదితర అంశాలపై ఆయన చర్చించారు. ఈ అంశంపై త్వరలో బందర్ పార్లమెంట్ సభ్యుడు వల్లభ నేని బాల సౌరితో కలిసి చర్చించనున్నామని సంబంధిత అధికారులు పూర్తి సమాచారంతో రావా లని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో పెడన మున్సిపల్ చైర్ పర్సన్ బళ్ళ. జ్యోత్నరాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ కాజా,ముడా వి. సీ. శివ నారాయణ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె వి కె పల్లా రావు,మున్సిపల్ కమిషనర్ మల్లవరపు అంజయ్య, కౌన్సిలర్లు కొసనం కరుణ కుమారి, పిచ్చుక సతీష్ బాబు వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

ఇద్దరు మత్తు డాక్టర్లను నియమించడం అభినందనీయం
- సూపర్‌డెంట్ ఇందిరాదేవి

విశాలాంధ్ర - గుడివాడ : స్థానిక ఏరియా ఆసుపత్రిలో ఇద్దరు మత్తు డాక్టర్లు నిమించడం అభినందనీయమని అసుపత్రి సూపర్‌డెంట్ ఇందిరాదేవి అన్నారు. మంగళవారం స్థానిక ఏరియా అసుపత్రిలో నూతనంగా నిమితులైన ఇద్దరు మత్తు డాక్టర్లులో ఒక్కరు అలేఖ్య విధులకు హజరైయియ్యారు. అమెను ఇందిరాదేవి అభినందిచారు.

pnb Housing Finance Limited

రిజిస్టర్డ్ ఆఫీస్ : 9వ అంతస్తు, అంతరిక్ష్ భవన్, 22, కె.జి.మార్గ్, న్యూఢిల్లీ - 110001
ఫోన్స్ : 011-23357171, 23357172, 23705414

పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, జివి ప్రైమ్ 31-4-363, 1వ అంతస్తు, అరండల్ పేట్, 4వ లైన్, గుంటూరు-522002
పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నం.39-3-1, 2వ అంతస్తు, ఆంజనేయ జ్యువెల్లర్స్ పైన ఎంజి రోడ్డు, విజయవాడ-520010

స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి/లు కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క నిబంధన 8(1) అనుగుణంగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 3 తో చదివే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించిపిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారిగా ఉన్న దిగువ సంతకందారు, ఈ కింద పేర్కొన్న రుణగ్రహీత(లు)కు ఈ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పిలుపు చేస్తూ కింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు/లు జారీచేయడమైనది. రుణగ్రహీత(లు) బాకీ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పేర్కొన్న నిబంధనల యొక్క నిబంధన-8 తో చదివే చట్టంలోని సెక్షన్ 13(4) కింద అతను/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించి, దిగువ వివరించిన ఆస్తిని కింద పేర్కొన్న తేదీలో దిగువ సంతకందారు స్వాధీనం చేసుకోవడమైనదని ఇందుమూలంగా రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమైనది. ఈ ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు నెరపరాదనియు మరియు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలైనా బకాయి మొత్తం మరియు దానిపై రుణఒప్పంద రేటు ప్రకారం వడ్డీకి గాను పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ చార్జికి లోబడి ఉండునని ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది. హామీగా పెట్టిన ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13, ఉప సెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

వ. నం.	బ్రాంచ్	లోన్ ఎకౌంట్ సంఖ్య(లు)	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత / హామీదారు(లు)/చట్టబద్ధ వారసుల పేరు	డిమాండ్ నోటీసు తేదీ	డిమాండ్ నోటీసు తేదీ నాటికి మొత్తం బాకీ	స్వాధీనత తేదీ, స్వభావం	తనఖాపెట్టిన ఆస్తుల వివరాలు
1	గుంటూరు	HOU/GNTR/1218/620302 & NHL/GNTR/1218/621314	ప్రభాకరరావు మేడా & రజని బొర్రు	26/10/2021	రూ. 5525583.67/- (యాభై ఐదు లక్షల ఇరవై ఐదు వేల ఐదువందల ఎనభై మూడు రూపాయల అరవై ఏడు పైసలు మాత్రమే)	17-11-2022 (లాంఛన ప్రాయం)	సర్వేనం. 1208/3, గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ ఏరియా పరిధి, గుంటూరు గ్రామం. కొలత 110 చదరపు గజాల భూమి. హద్దులు: తూర్పు: ఇతరులకు చెందిన స్థలం-16'; ఉత్తరం: కరీంకు చెందిన స్థలం-62'. దక్షిణం: షేక్ రమీజున్నిసా బేగంకు చెందిన స్థలం - 62'; పడమర: 25' వెడల్పు రోడ్డు-16".
2	గుంటూరు	NHL/GNTR/0619/707720	హరూన్ రషీద్ ఎస్ ఎం, జరీనా రషీద్ షేక్ & ఎం/ఎస్. న్యూ సిద్దిఖి ట్రేడర్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న దాని యజమాని హరూన్ రషీద్ ఎస్ ఎం	15/07/2022	రూ. 13571675.83/- (ఒక కోటి ముప్పై ఐదు లక్షల డెబ్బై ఒక్క వేల ఆరువందల డెబ్బై ఐదు రూపాయల ఎనభై మూడు పైసలు మాత్రమే)	17-10-2022 (లాంఛన ప్రాయం)	"ఐటెమ్ నం:01:- ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ రిజిస్ట్రీ, న్యూ గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, పెదకాకాని గ్రామం, ఆటోనగర్ ఫేజ్ 1 & 2లోని ప్లాట్ నం.89, డి.నం.984లో 397.125 చదరపు గజాల కొలత భూమి ఆస్తి యావత్తు.హద్దులు: తూర్పు: 60 అడు వెడల్పు రోడ్డు-32.06 అడు; దక్షిణం: ప్లాట్ నం.90లో షేక్ అక్బర్‌కు చెందిన ఆస్తి - 110.0 అడు, పడమర: ప్లాట్ నం.97లో షేక్ ఇబ్రహీంకు చెందిన ఆస్తి-32.06 అడు; ఉత్తరం: ఎంఎస్ న్యూ సిద్దిఖి ట్రేడర్స్ యొక్క ఆస్తి-110.0 అడు. ఐటెమ్ నం.02: ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ రిజిస్ట్రీ, న్యూ గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, పెదకాకాని గ్రామం, ఆటోనగర్ ఫేజ్ 1 & 2లోని ప్లాట్ నం.89, డి.నం.984లో 397.125 చదరపు గజాల కొలత భూమి ఆస్తి. హద్దులు: తూర్పు : 60 అడు వెడల్పు రోడ్డు-32.6 అడు; దక్షిణం: ఎం/ఎస్ న్యూ సిద్దిఖి ట్రేడర్స్ యొక్క ఆస్తి-110.0 అడు, పడమర: ప్లాట్ నం.97. 32.06 అడు, ఉత్తరం: ప్లాట్ నం.88. 110.0 అడు.
3	విజయవాడ	HOU/VJWD/1118/608384	రాయపల్లి వెంకట భాస్కర్‌రావు & రామేశ్వరి రాయపల్లి లక్ష్మి	17/11/2021	రూ.3138790.31/- (ముప్పై ఒక్క లక్షల ముప్పై ఎనిమిది వేల ఏడు వందల తొంభై రూపాయల ముప్పై ఒక్క పైసలు మాత్రమే)	19-11-2022 (లాంఛన ప్రాయం)	కృష్ణా జిల్లా, విజయవాడ డిస్ట్రిక్ట్ రిజిస్ట్రీ, విజయవాడ, విజయవాడ విలేజ్ భాగం, రాజరాజేశ్వరి పేట అలియాస్ కంసాలిపేట, ఆర్.ఎస్.నం.74/2లో ఉన్న 150 చ.అ.ల ఉమ్మడి ప్రదేశం, 610 చ.అ.ల ప్లింత్ ఏరియాతో పద్మావతి ఎన్‌క్లేవ్ యొక్క మూడవ అంతస్తులో ఫ్లాట్ నం.402 ఆధారంగా ఉన్న ఫ్లాట్‌తో పాటు 2394 చదరపు గజాలు (2001.69 చ. మీలు) మొత్తం విస్తీర్ణం నుండి 39.9 చదరపు గజాలు (33.36 చ.మీ) విస్తీర్ణం. భూమి హద్దులు: తూర్పు: ఘనవెంకట కృష్ణ కిషోర్ యొక్క ఆస్తి, దక్షిణం: డొంక, పడమర: 30 అడు వెడల్పు రోడ్డు, ఉత్తరం: షేక్ బాషా మరియు ఇతరుల ఆస్తి. ఫ్లాట్ హద్దులు: తూర్పు: ఉమ్మడి కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఫ్లాట్ నం.401.
4	విజయవాడ	HOU/VJWD/0218/496578	కపిలవాయి శ్రీనివాసరావు & కపిలవాయి సుభ భారతి & శ్రీ శ్రీనివాసా ఎంటర్ ప్రైజెస్	26/10/2021	రూ.1252443/- (పన్నెండు లక్షల యాభై రెండు వేల నాలుగు వందల నలభై మూడు రూపాయలు మాత్రమే)	19-11-2022 (లాంఛన ప్రాయం)	గుంటూరు జిల్లా, తాడికొండ సబ్ జిల్లా, తాడికొండ మండల ఏరియా పరిధి, తాడికొండ గ్రామ పంచాయతీ, తాడికొండ గ్రామం, అడంగల్ 1 బి ప్రకారం డి.నం.319/2ఎ, డి.నం.లు 322-ఎ, 322-బి, 322-సి, 322-డి, 323-2, 323-3, 319-2బి, 2సి లో ఏసీ 0-47 సెంట్ల విస్తీర్ణం, డి.నం. 322-ఎ1లో ఏసీ 0-84 సెంట్ల విస్తీర్ణం, డి.నం.322-ఎ2లో ఎసి.0-85 సెంట్లు , డి.నం. 322-బి1లో 0-84 సెంట్ల విస్తీర్ణం, డి.నం.322-బి2లో ఎసి-0-83 సెంట్ల విస్తీర్ణం, డి.నం.322-సి2లో ఏసి 1-00 సెంట్ల విస్తీర్ణం, డి.నం. 322-డి2లో ఏసి 0-42 సెంట్ల విస్తీర్ణం, డి.నం.323-2ఎలో ఏసి 0-35 సెంట్లు, డి.నం.323-2బిలో ఏసి 0-35 సెంట్లు, డి.నం. 323-3ఎలో ఎసి 0-28.1/2 సెంట్లు, డి.నం.323-3బిలో ఏసి 0-28.1/2 సెంట్లు, డి.నం.319-2బి1లో ఏసి 0-48 సెంట్లు, డి.నం.319-2సి1లో ఏసి 0-42 సెంట్ల విస్తీర్ణం. ఈ మొత్తం ఏసి 7-37 సెంట్ల విస్తీర్ణ భూమిని శ్రీ భ్రమర టౌన్‌షిప్, గుంటూరు ద్వారా శ్రీ భ్రమర అర్బన్ సిటీ ఫేజ్-3 పేరుతో ఎల్.పి.నం.31/2017/జిఎస్‌టి గా ఏపీసీఆర్‌డిఏ ప్లాట్లుగా విడగొట్టబడినది. అందులో ఈరోజు వరకు మీకు విక్రయించిన ప్లాట్ నం.29 167 చదరపు గజాల విస్తీర్ణం. హద్దులు: తూర్పు: 40 అడు వెడల్పు రోడ్డు -30'0", దక్షిణం: ప్లాట్ నం.30కి చెందిన స్థలం-50'0", పడమర: ప్లాట్ నం.34కు చెందిన స్థలం-30'0", ఉత్తరం: ప్లాట్ నం.28 స్థలం-50'0". ఈ సరిహద్దుల పరిధిలో 167 చదరపు గజాలు లేదా 139.62 చదరపు మీటర్ల ఖాళీ స్థలం.

తేదీ : 23-11-2022, ప్రదేశము : గుంటూరు
సం/-అధీకృత అధికారి, పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కరెంట్ బాదుడుపై ప్రభుత్వాన్ని నిలదీయండి

- ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌రావు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : కరెంట్ బాదుడుపై ప్రజలు ప్రభుత్వాన్ని నిలదీయాలని ఎమ్మెల్యే గద్దె రామమోహనరావు అన్నారు. స్థానిక 12వ డివిజన్ అయ్యప్పనగర్‌లో మంగళవారం పర్యటించిన ఎమ్మెల్యే స్వయం ఉపాది నిమిత్తం అన్నపూర్ణమ్మకు తోపుడు బండిని, వెంకటరెడ్డికి ప్లాట్ ఫారం రిక్షాను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ప్రచారంలో వైసీపీ అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన మూడున్నరేళ్లలో చార్జీలు తగ్గించకపోగా ఐదు సార్లు విద్యుత్ పెంచారన్నారు. 2019లో రూ.200 ఉన్న విద్యుత్ బిల్లులు ఇప్పుడు రూ.1200 నుంచి రూ.2వేలు వరకు వస్తుండటంతో సామాన్యులు తమ సంపాదనలో విద్యుత్ బిల్లులు, అద్దెలకు సరిపోతోందన్నారు. పెరిగిన విద్యుత్ ఛార్జీలు, ఆస్థిపన్ను, నీటి చార్జీలు, నిత్యవసర వస్తువుల ధరలతో సామాన్య, పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ తీరు మారకపోతే వచ్చే ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ డివిజన్ అధ్యక్షులు సత్యనారాయణ, బాలయోగి, నారాయణ, చిన్నతల్లి స్థానికులు పాల్గొన్నారు.

వ్యవస్థ పటిష్టతకు ఐకమత్యం అవసరం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : వ్యవస్థ పటిష్టతకు ఐకమత్యం అవసరమని,ఆ ఐకమత్యమే వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సోపానంగా నిలుస్తుందని సెంట్రల్ ఎమ్మెల్యే,ఏపి ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్‌మల్లాది విష్ణువర్ధన్ అన్నారు. నాయీ బ్రాహ్మణ వాయిద్య వృత్తి కళాకారుల శిక్షణ కేంద్రం,వాయిద్య కళాకారుల సంఘం ఆధ్వర్యంలో తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో నిర్వహించిన శ్రీ త్యాగరాజ స్వామి వారి ఆరాధనోత్సవ సభా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నాయీ బ్రాహ్మణ వాయిద్య వృత్తి కళాకారులందరూ ఐకమత్యంతో ఉంటేనే వారికి ఉన్న సమస్యలను పరిష్కరించుకోగలరని అన్నారు. వాయిద్య కళాకారుల ప్రతిభను ప్రామాణికంగా తీసుకొని దేవాలయాలలో ఖాళీగా ఉన్న పోస్టులను వాయిద్య కళాకారులతో భర్తీ చేసేందుకు సమస్యను సి ఎం దృష్టికి తీసుకు వెళతానన్నారు. ఆధ్యాత్మిక,ధార్మిక వేత్త, సామాజిక,సాంఘిక,సాంస్కృతిక, సాహిత్య సేవా తత్పరులు వేముల హజరత్తయ్యగుప్త మాట్లాడుతూ శుభకార్యాలలో,దైవ కార్యక్రమాలలో మంగళ వాయిద్యాల విశిష్టత ఎంతో ఉందని,మంగళ వాయిద్యాలనే వృత్తిగా చేసుకొని జీవించే కళాకారుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తే రాష్ట్రంలో వాయిద్య కళాకారుల వృత్తికి జీవం పోసినట్లవుతుందని అన్నారు. వారిని ఆదుకోవటం అవసరమన్నారు. వేదికపై గోనుగుంట్ల యలమందరావు, డాక్టర్ యాళ్ళూరి శ్రీనివాసులు,సిహెచ్ రాజేశ్వరి,ఇంటూరి మురళీకృష్ణ, రాయవరపు నానాజీ, అంజలి, ద్రాక్షారపు సూరిబాబు, మల్కాపురం కనకారావు, కొంగితాల లక్ష్మీపతి, దాలిపర్తి ధన్వంతరి, సిహెచ్ సీతారామయ్య, రామవరపు అర్జునరావు,నర్సీపురం సురేష్,వడ్లాది కృష్ణ,వడ్లాది రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల సమస్యలు పరిష్కరించాలి

సభలో మాట్లాడుతున్న చిలకలపూడి పాపారావు

విశాలాంధ్ర, విజయవాడ,(గాంధీనగర్) : గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్ర,దేశం అభివృద్ధి చెందుతాయని ఆనాడు మహాత్మా గాంధీ అన్నారని అయితే నేడు సర్పంచ్‌లుగా రాజకీయాలకు అతీతంగా తాము ఎన్నికైనా గ్రామాభివృద్ధికి ఎక్కడా ఉండటంలేదని అంతే కాకుండా సర్పంచ్‌లుగా తాము అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని తక్షణం తమకు రాజ్యాంగం కల్పించి హక్కుల ప్రకారం నిధులు ఇచ్చి గౌరవప్రదమైన విధంగా గుర్తింపు ఇచ్చే విధంగా ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయితీ సర్పంచ్‌లు విజ్ఞప్తి చేశారు. మంగళవారం గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సర్పంచ్‌లు సమావేశం నిర్వహించి పలు తీర్మానాలు ఆమోదించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లాకు చెందిన సర్పంచ్ చిలకలపూడి పాపారావు, జాస్తి విరాంజ నేయులు, సర్పంచ్‌లు శివచంద్రరెడ్డి,ముప్పాళ్ళ మనోహర్, టి.కృష్ణమోహన్, కె.నరేంద్ర,వరి శ్రీదేవి,సునీత,తాడికొండ నరసింహరావు,శివారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

'జరమన'కు నివాళులర్పించిన ఎమ్మెల్యే జగన్ మోహన్‌రావు

విశాలాంధ్ర-నందిగామ టౌన్ : నందిగామ పట్టణంలోని 12వ వార్డులో సీపీఐ జిల్లా నాయకులు దివంగత కామ్రేడ్ జరమన నాగేశ్వర రావు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సిపిఐ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జాతీయ రైఫిల్ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో ముఖేష్ కొత్త రికార్డు

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : ద నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (రాఫ్) ఆధ్వర్యంలో ఈ నెల 20 నుంచి భోపాల్‌లో జరుగుతున్న జాతీయ రైఫిల్ షూటింగ్ ఛాంపియన్‌షిప్ పిస్టల విభాగ ఆంధ్రప్రదేశ్ జట్టుకు చెందిన యన్. ముఖేష్ 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ సివిల్ విభాగంలో అద్భుతమైన ప్రతిభ కనుబరచి బంగారు పతకంతోపాటు జాతీయ కొత్త రికార్డు సాధించాడు. ఐ.యస్.యస్.యఫ్ విభాగంలో కూడా బంగారు పతకం సాధించాడు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన ముఖేష్‌ని రాఫ్ శెక్రటరీ రాజ్ కుమార్, ఇండియన్ అకాడమీస్ డైరెక్టర్ నాగిశెట్టి సుబ్రహ్మణ్యేశ్వర రావు, తల్లిదండ్రులు యన్. శ్రీనివాస రావు మరియు పలువురు అభినందించారు.

వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు కృషి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): రాష్ట్ర వక్ఫ్ ఆస్తుల పరిరక్షనే ధ్యేయంగా వక్ఫ్ బోర్డు కృషి చేస్తుందని ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ వి.ఖాదర్ బాషా అన్నారు. మంగళవారం రాష్ట్ర వక్ఫ్ బోర్డు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 10 జిల్లాలో వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు జిల్లా కమిటీ నియమించడం జరిగిందన్నారు. బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి వక్ఫ్ బోర్డులె అనేక విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. అవినీతికి తావులేకుండా, తామందరూ పనిచేస్తున్నామన్నారు. సమర్థవంతంగా పనిచేసే ప్రక్రియలో భాగంగా జిల్లా వక్ఫ్‌బోర్డు కమిటీలు ప్రక టించడం జరిగిందన్నారు. మిగిలి జిల్లాలలో త్వరలోనే కమిటీ నియమిస్తారని తెలిపారు. ఈ కమిటీ సభ్యులు జిల్లాలో వారిగా ఉన్న వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ పాడుపడతారన్నారు.

జిల్లాల వారీగా అధ్యక్షులు

తిరపతి సిరాజ్ బాషా , అన్నమయ్య జిల్లా కరిముల్లా , ఈస్ట్ గోదావరి ఆరీఫ్ , కాకినాడ రెహమతుల్లా , గుంటురు షేక్.జిలానీ, శ్రీకాకులం సిరాజుద్దీన్ , కొనసీమ అబ్దుల్ ఖాదర్ , కర్నూలు నియాజ్ సాహేబ్ , నెల్లూరు మీరా మోహిద్దీన్ , వెస్ట్ గొదావరి కరీముల్లా బాషా లకు ఈరోజు నియామకపత్రాలను అందజేశామన్నారు ఈ సమావేశంలో వక్ఫ్ బొరు సభ్యుడు బషిరుద్దీన్ పాల్గొన్నారు.

గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయండి

సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు పిలుపు

తిరువూరులో సీపీఐ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న కోటేశ్వరరావు

విశాలాంధ్ర-తిరువూరు: నియోజక వర్గంలోని గ్రామ శాఖలు బలంగా ఉంటేనే పార్టీ పటిష్టంగా ఉంటుందని, పార్టీ సభ్యులందరూ గ్రామాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. స్థానిక సుంకర వీరభద్రరావు భవన్ మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం తూము కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం పార్టీ కేడర్ పనిచేసిన రోజున ప్రజల మన్ననలు పొందుతారన్నారు. ప్రజలచే ఎన్నుకోబడిన ప్రభుత్వాలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించలేకపోతున్నాయని, వారిచ్చిన వాగ్దానాలు అమలుచేయమంటే ప్రజలతరుపున మాట్లాడే వారిపై తప్పుడు కేసులు, అక్రమంగా నిర్బంధించటాలు జరుగుతున్నాయని ఈ రకమైన చర్యలు మంచిది కాదని అయన తెలిపారు. సీపీఐ శ్రేణులు భయపడకుండా ప్రజల తరుపున పనిచేసి ఎర్రజండా విలువను మరింత పెంచాలని అయన కోరారు. ఈనెల 24వ తేదీన జిల్లాలో ఉన్న శాఖా కార్యదర్శులు, మండల కార్యదర్శులు, జిల్లా కమిటీ సభ్యుల జనరల్ బాడీ సమావేశం జి. కొండూరు మండలం చెవుటూరు గ్రామంలో జరుగుతుందని, నియోజకవర్గంలో ఉన్న పార్టీ బాధ్యులు సకాలంలో ఆ మీటింగ్ కి రావాలని కోరారు. ఈ సమావేశానికి సంబందించి తిరువూరు, మైలవరం మండలాల్లో కూడా విస్తృతంగా పర్యటించి పార్టీ ముఖ్య నాయకులకు దిశా నిర్దేశం చేసినట్లు కోటేశ్వరరావు తెలిపారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కార్యదర్శి ఎస్ కె నాగుల్ మీరా, తిరువూరు టౌన్, ఏ కొండూరు, గంపలగూడెం, తిరువూరు, విసన్నపేట మండలాల కార్యదర్శులు కొత్తపల్లి సుందరరావు, మేకల దేవిడ్, ఉన్నం సాంబశివరావు, నృసింహాద్రి వనమాలి, మర్శకట్ల త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు

కలెక్టర్ ఎస్.డిల్లీరావు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : పాఠశాల నిర్వహణ నిధులతో (స్కూల్ మెయింటినెన్స్ ఫండ్స్) మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన పనులను గుర్తించేందుకు జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. నగరంలోని పటమట కోనేరు బసవయ్యచౌదరి ఉన్నత పాఠశాలలో మంగళవారం రూ.60 వేల పాఠశాల నిర్వహణ నిధులతో చేపట్టిన పనులను కలెక్టర్ మంగళవారం పరిశీలించి నాణ్యత, నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. మరుగుదొడ్ల నిర్వహణను స్వయంగా పరిశీలించి తలుపులు, ట్యాప్‌లు, పగిలిన టైల్స్ నాణ్యత లోపాలపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల నిర్వహణ నిధులతో లోపాలను సరిచేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలోనే మోడల్ స్కూల్‌గా పేరు ఉన్న కోనేరు బసవయ్యచౌదరి ఉన్నత పాఠశాలలో నిర్వహణ ఈ విధంగా ఉంటే ఇతర పాఠశాలల్లో పరిస్థితి ఏవిధంగా ఉంటుందో అని అసహనం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 341 ప్రభుత్వ పాఠశాలల్లోని మండల స్థాయిలో ఎంపీడీవోలు, తహశీల్దార్లు, విద్యాశాఖాధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో చర్చించి ఆయా పాఠశాలలో అందుబాటులో ఉన్న నిధులు, ఇప్పటి వరకు చేసిన ఖర్చు ఇంకనూ చేపట్టాల్సిన పనులపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని నివేధిక అందించేలా ఆదేశించారు. ఇకపై తాను కూడా క్షేత్రస్థాయిలో పనులను పరిశీలిస్తానని, ప్రతి పాఠశాలలోను పాఠశాల నిర్వహణ నిధులతో మౌలిక వసతుల అభివృద్ధికి ఖర్చుచేయాల్సి ఉంటుందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేసే నాడు-నేడు పథకంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. కే.కోట్ల నిధులను విద్యకు ప్రభుత్వం ఖర్చు చేస్తున్నదని, సీఎం ఆశయాలకు అనుగుణంగా పాఠశాలలో నాణ్యత, నీటి వసతితో మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు కల్పించాల్సిన భాధ్యత అధికారులపై ఉందన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు.

ఉపాధ్యాయునిగా పాఠాలు బోధించిన కలెక్టర్

జెడ్పీహెచ్ స్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులను తెలుగు, ఇంగ్లీషు, లెక్కలకు సంబంధించిన పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. కొన్ని తెలుగు పదాలను బోర్డుపై రాయమని విద్యార్థులతో చెప్పటంతో వారు రాసిన తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పాఠ్యాంశాలను చదివి అర్థం చేసుకునేలా విద్యార్థులను తీర్చిదిద్ది, చదువుతో పాటు రాయడం కూడా నేర్పించాలన్నారు. విద్యార్థుల్లోని భయాలను పోగొట్టి, వారికి అర్థమయ్యే రీతిలో బోధన ఉండాలని సూచించారు. ఈ పర్యటనలో డీఇవో సీవీ.రేణుక, పాఠశాల హెచ్ఎం కె.ఏ.ప్రేమ్‌సాగర్ పాల్గొన్నారు.

జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

తిరువూరులో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

విశాలాంధ్ర-తిరువూరు: ఈనెల 26, 27, 28 తేదీలలో రాజమండ్రిలో జరుగుతున్న భవన నిర్మాణ కార్మికుల 7వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సంఘ జిల్లా కార్యదర్శి షేక్ ఉమ్మర్ వలి అన్నారు. తిరువూరులో మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ భవన నిర్మాణ కార్మిక సంఘం 7వ మహాసభల గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు ను పునరుద్దరణ చేసి భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి డిమాండ్ చేశారు. ఈనెల 26 మహా ప్రదర్శన అనంతరం జరిగే బహిరంగ సభకు కార్మికులు వేలాదిగా తరలివచ్చి జయప్రదం ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు వెంకటకృష్ణ, నాగుల్ మీరా, రామారావు, శ్రీను, ప్రసాదు, ఎ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేటను అభివృద్ధి పథంలో నడిపించేందకు కృషి

విశాలాంధ్ర - జగ్గయ్యపేట : మున్సిపల్ కౌన్సిలర్లు ఎన్నిక కాబడి సంవత్సరకాలం పూర్తయిన సందర్బంగా మంగళ వారం స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులకు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా చైర్మన్ మాట్లాడుతూ ఈ సంవత్సర కాలంలో స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను సూచనలతో జగ్గయ్యపేట అభివృద్దిలో భాగంగా సుమారు 13 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని ముందు ముందు రోజులలో జగ్గయ్యపేట పట్టణాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధి చెందిన పట్టణంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా జగ్గయ్యపేట పట్టణ సుందరీకరణలో భాగంగా ఊర చెరువును ఆధునికరిస్తున్నామని, మినీ పార్కు నిర్మిస్తున్నామని, ఎన్నో సంవత్సరాల నుంచి జగ్గయ్యపేట ప్రజలు ఎదురుచూస్తున్న కృష్ణా జలాలను పట్టణ ప్రజలకు అందించటం కౌన్సిల్ యొక్క అదృష్టంగా భావిస్తున్నామని తెలియజేశారు. కౌన్సిల్ సభ్యులందరూ జగ్గయ్యపేట పట్టణాన్ని మరింత అభివృద్ధి చేయడానికి విలువైన సలహాలు సూచనలు ఇవ్వాలని ఈ సందర్బంగా ఆయన కోరారు.అనంతరం కేక్ కట్ చేసి కౌన్సిల్ సభ్యులకు, మునిసిపల్ సిబ్బందికి పంచారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, షేక్ హఫీజున్నిసా కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ జయరాం, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జల జీవన్ మిషన్ ప్రాజెక్టుకు ఎంపికైన పెనుగంచిప్రోలు



విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు జల జీవన్. మిషన్ ప్రాజెక్టు కు ఎంపిక యినందుకు ఎమ్మెల్యే ఉదయభానుకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి. పెనుగంచిప్రోలు గ్రామంలో ఎంతో కాలంగా ఉన్న త్రాగునీటి సమస్య అధిగమించేందుకు వేల్పుల పద్మ కుమారి సర్పంచిగా తాను ఎన్నికైన నాటినుండి ఎంతో కృషి చేస్తున్నారు. వారి కృషి ఫలితంగా ప్రభుత్వ విప్ఎమ్మెల్యే సామినేని ఉదయభాను సానుకూలంగా స్పందించి. అధికారులతో మాట్లాడి జనజీవన్ మిషన్ ద్వారా రెండు కోట్ల 64 లక్షల రూపాయలు తూర్పుబజారు పైప్ లైన్ కొరకు నిధులు మంజూరు చేసారు. అంతేకాక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ, ఆర్డబ్ల్యూఎస్ జగ్గయ్యపేట డి ఈ, జల జీవన్ మిషన్ రాష్ట్ర జిల్లా స్థాయి అధికారుల కృషితో జల జీవన్ ప్రాజెక్ట్ అభివృద్ధి కింద పెనుగంచిప్రోలు గ్రామం ఎంపిక కాబడినది. ఈ సందర్భంగా సర్పంచ్ పద్మ కుమారి ఆధ్వర్యంలో జల జీవన్ మిషన్ ఉమ్మడి కృష్ణా జిల్లా కోఆర్డినేటర్స్, ప్రోగ్రాం మేనేజర్ తదితరులు గ్రామానికి వచ్చి పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో నీటి సమస్యను అధిగమించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, 2024 కల్లా గ్రామంలో స్వచ్ఛమైన త్రాగునీరును అందించేందుకు ప్రయత్నాలు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జల జీవన్ మిషన్ ఉమ్మడి డిస్ట్రిక్ట్ కోర్డినేటర్ జి.రామకృష్ణ, ఎం. నాగేశ్వరావు, ప్రోగ్రాం మేనేజర్ రామ శేషాచార్యులు, గ్రామ అభివృద్ధి కవి ఎటీ చైర్మన్ వేల్పుల రవికు మార్, గ్రామ పం చాయతీ ఈ వో జి. శ్యాం కుమార్, సచివాలయం 2 ఆశలత, జగ్గయ్యపేట, పెనుగంచి ప్రోలు ఐ ఎస్ ఏ కోర్డినేటర్ వి లక్ష్మి పాల్గొన్నారు.

నియోజకవర్గస్థాయి క్రీడలు ప్రారంభం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: తిరువూరు నియోజకవర్గస్థాయి క్రీడా సంబరాల్లో భాగంగా మండలంలోని పుట్రేల జడ్పీ పాఠశాలలో ఆటలపోటీలను మంగళవారం ఎంపీపీ పి.మెర్సీ వనజాక్షి ప్రారంభించారు. ఈ సందర్భంగా యువత క్రీడల్లో తమ ప్రతిభను చూపటం ద్వారా ఉన్నతస్థానాలు సాధించాలని సూచించారు. ఎంపీడీఓ ఎస్.వెంకట రమణ క్రీడల నిర్వహణను పర్యవేక్షించారు. నియోజకవర్గ క్రీడల నిర్వహణాధికారి ఎం.రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచి కారుమంచి స్వాతి, హెచ్ఎం జయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

విశాలాంధ్ర, గంపలగూడెం : మండలంలోని కనుమూరు, గుళ్ళపూడి, నెమలి, సత్యాల పాడు, అమ్మిరెడ్డిగూడెం, చిన్న కొమిర గ్రామాలలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను ఎంపీడీవో ఎర్రమల పిచ్చిరెడ్డి, తహసిల్దార్ జి బాలకృష్ణారెడ్డి, వ్యవసాయ అధికారి బి సాయి శ్రీ లు మంగళవారం పరిశీలించారు. ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం సిబ్బందిని, వ్యవసాయ శాఖ సిబ్బందిని ఎండిఓ వై పి రెడ్డి ఆదేశించారు.

CHANGE OF NAME

I, THOMMANDRU ANUPAMA JYOTHI (old Name) W/o.Thommandru Suresh, R/o.10-2-66, Sri Durga Nilayam, Arjun Street, Mallikarjunapeta, Gosala, VIJAYAWADA - 01. A.P, Have Change My Name to THOMMANDRU VENKATA ANUPAMA JYOTHI (New Name) Here after My Name is known as THOMMANDRU VENKATA ANUPAMA JYOTHI.

డాక్యుమెంట్లు పోయినవి

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా యొక్క స్థలమునకు సంబంధించిన దస్తావేజులు (నెం.3045/2013, SRO, దేవరకొండ) 11-11-2022 తేదీన విజయవాడలో జిరాక్స్ కాపీ తీసుకొని వస్తుండగా సిద్ధార్థ సర్కిల్ దగ్గర పోయినవి. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింద తెలుపబడిన మొబైల్ నెంబర్‌కు తెలియజేయ ప్రార్థన.

• ఇట్లు: ఎం ఎం నాయక్ •

సెల్: 7207100541

బంగారు నగల వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా ది.25-11-2022 శుక్రవారం ఉ. 11 గంటలకు [illegible] 389.00 గ్రాములు [illegible] 50.00 గ్రాములు [illegible]

H.O. [illegible] ఫైనాన్స్ [illegible]

డోర్ నం. 59-2-1/2, [illegible] -10.

సెల్: 88851 22377

GENERAL NOTICE

IN THE COURT OF THE HON'BLE I ADDL. SENIOR CIVIL JUDGE :: GUNTUR

I.P. NO. 87/2022

Between :

Guntupalli Subba Rao, S/o. Guntupalli Uma Maheswara Rao, R/o. D. No. 15-6-81, Reddy Street, 1st lane, Old Guntur, Guntur. ...Petitioner

and

28) Pamarthi Venkateswarlu, S/o. Not Known, R/o. D.No. 11-4A, Near Sai Baba Temple, Government Employees Street, Nunna Village, Vijayawada ...Respondent

[illegible] -2022 [illegible]

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది: 25-11-2022.

N.V. SWAMY,

Advocate for Petitioner, Guntur.

Cell: 9390766999

విశాలాంధ్ర

ఎన్టీఆర్ జిల్లా

జరబన నాగేశ్వరరావుకు నివాళి

కామ్రేడ్ జరబన నాగేశ్వరరావు ప్రథమ సంస్మరణ సభలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనేపూడి శంకర్

తొలితరం సీపీఐ నేత కంచి చంద్రరావు కన్నుమూత

-అక్కినేని వనజ, సీహెచ్.కోటేశ్వరరావు, చలసాని రామారావు పలువురు నివాళులు

కంచి చంద్రరావు(ఫైల్)

నివాళులర్పిస్తున్న సీహెచ్ కోటేశ్వరరావు తదితరులు

విశాలాంధ్ర-విజయవాడ : ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి.కొండూరు మండలం, కొండపల్లి గ్రామా నికి చెందిన తొలితరం కమ్యూ నిస్టు నేత, మైలవరం నియోజక వర్గం పార్టీ నిర్మాతల్లోలో ప్రముఖులుకొండపల్లి గ్రామ పార్టీ కార్యదర్శిగా, నియోజకవర్గ కమిటీలో సభ్యులుగా, జిల్లా సమితి సభ్యులుగా అనేక సంవత్సరాల పాటు సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించిడంలో అయిదు దశాబ్దాలు పాటు విశాలాంధ్ర పత్రిక ఏజెంటుగా పని చేసిన కామ్రేడ్ కంచి చంద్రరావు ఆదివారం రాత్రి తన స్వగృహంలో శాశ్వతంగా కన్నుమూశారు. ఆయన వయసు97 సంవత్సరాలు. చంద్రరావు మరణ వార్త తెలియగానే సీపీఐ కేంద్ర కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీహెచ్.కోటేశ్వరరావు, ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు చలసాని వెంకట రామారావు, సీపీఐ మైలవరం నియోజకవర్గ కార్యదర్శి బుడ్డి రమేష్, మహిళా సమాఖ్య జిల్లా నాయకులు సీహెచ్.దుర్గా కోటేశ్వరరావు, మండల కార్యదర్శి కన్నా వెంకటేశ్వరరావు, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు కొండపల్లి అప్పారావు, తదితరులు వెళ్లి చంద్రరావు భౌతికకాయాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతికి సంతాపాన్ని ప్రకటించారు. చంద్రరావు కుటుంబానికి సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో కొండపల్లి మాజీ సర్పంచ్ వెనిగళ్ల అమ్మాజీ, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు వెనిగళ్ల మురళీమోహన్, మాజీ సర్పంచ్ కొల్లి వెంకటేశ్వరరావు, వైసీపీ, జనసేన, టీడీపీ, సీపీఐ, సీపీఎం పార్టీలకు చెందిన మిక్కిలి శరభయ్య, అక్కాల గాంధీ, ఎం.విజయకుమార్, ప్రముఖ స్ఫూర్తి డాక్టర్ శోభా మోహనరావు, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు వచ్చి కడసారిగా కామ్రేడ్ చంద్రరావుకు నివాళులర్పించారు. మంగళవారం అంతిమ యాత్ర నిర్వహించారు. అనంతరం కొండపల్లి స్మశానవాటిలో అంత్యక్రియలు జరిగాయి.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-ఏ.కొండూరు : కుల మత రాజకీయపార్టీలకతీతంగా అర్హత కలిగిన ఉన్న ప్రతి ఒక్క పేదవాడికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని తిరువూరు నియోజవర్గ ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ఎ.కొండూరు తండా లో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రక్షణనిధికి తండాలో విశేష స్పందన లభించింది. ప్రజలు పూల హారాలతో అడుగడుగునా బ్రహ్మారథం పట్టారు. పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందకపోతే అధికారులతో మాట్లాడి సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజారంజక పాలన పట్ల ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని, ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి చెన్నారావు, జడ్పీటీసీ భూక్యాగనియా, వైస్ ఎంపీపీ గుంటక శివారెడ్డి, సర్పంచ్ భూక్యా సావిత్రిశ్రీను, వైసిపి రాష్ట్ర నాయకులు నరెడ్ల వీరారెడ్డి, మాజీ జెడ్పిటిసి పాలం ఆంజనేయులు, కేడీసీసీ డైరెక్టర్ భూక్యా రాణి, జడ్పిటిసి భీమిరెడ్డి లోకేష్ రెడ్డి, ఎంపీపీ పిల్లి వనజాక్షి, పీఏసీఎస్ అధ్యక్షులు తుమ్మూరు వెంకటేశ్వరరెడ్డి, ఎ.వెంకట రెడ్డి, గుర్రాల వెంకట్రావు, కంభంపాడు ఎంపీటీసీ కోటపుల్లారావు, మోర్ల సాంబయ్య, మాజీ సర్పంచ్ దాసరి సతీష్ కుక్కల వైకుంఠరావు, తహసీల్దార్ సిహెచ్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో పి వి ఎస్ నాగేశ్వరరావు, ఏవో షేక్ టిప్పు సుల్తాన్, ఆర్డబ్ల్యూఎస్ ఎఈ లక్ష్మీ పంచాయతీ సచివాలయ సిబ్బంది, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్/ఆర్బిట్రేటర్ (డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్) కోర్టు విజయవాడ, కృష్ణాజిల్లా

ఆర్బిట్రేషన్/ చిట్‌ఫండ్/క్లెయిమ్ పిటీషన్ నెం. 150/2021

పిటీషనర్ :

యమ్/యస్. శ్రీరామ్ చిట్స్ ప్రై లిమిటెడ్, వ్యూయూరు బ్రాంచి రిప్రజెంటెడ్ బై / డివిజనల్ / సీనియర్ మేనేజర్/జి.పి.ఎ.హోల్డర్ - డిస్‌ప్యూటెంట్

మరియు

K. Mahalakshmi & 3 అదర్స్ - అపోనెంట్స్

Opp-3: Kondaru Ratnam S/o. Sanjiva Rao, aged above 44 years, Occupation : Attender, Animal Husbandry Department, Resident of D.No.3-16, Bhushanagulla, Peda parupudi mandal Krishna Dist.

Opp-4: Kagitha Venkateswara Rao, S/o. Radha Krishna Murthy, aged above 60 years, Occupation :Agriculture Resident D.No.8-144, MurthyRaju Gudem, Vuyyuru Krishna Dist.

మీ పై పైన ఉదహరించిన క్లెయిమ్ పిటీషన్‌ను పైనుదహరించిన డిస్‌ప్యూటెంట్ చిట్ బాకీ వసూలు నిమిత్తము రూ.33,202 దాఖలు చేసియున్నారు. శ్రీయుత డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ (ఆర్బిట్రేటర్) ఎదుట మీ వాదనలు తెలుపుకొనుటకు గాను ది. 25-11- 2022వ తేదీ హాజరు అవుట కొరకు నోటీసుకు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియచేయమని ఆదేశించియున్నారు. కావున ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా ది. 25-11- 2022 తేదీన మీరు స్వయంగాగానీ, మీ తరుపున న్యాయవాది ద్వారాగానీ శ్రీయుత డిప్యూటీ రిజిస్ట్రార్/ఆర్బిట్రేటర్, జిల్లా రిజిస్ట్రార్ వారి కార్యాలయము, డోర్ నెం.56-6-7ఎ, ప్రియా చిల్డ్రన్ హాస్పటల్ ఎదురుగా, పంట కాలువ రోడ్డు, మారుతీ కాలనీ, పటమట, విజయవాడ నందు ది. 25-11-2022 ఉదయం 10.30 ని॥లకు హాజరు అయి తమ ఆక్షేపణలు తెలియ చేసుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమందు ఈ క్లెయిమ్‌ను విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా తేది: 25-11- 2022, ఉదయం గం॥ 10.30ని॥లు

(శ్రీయుత కోర్టువారి ఆదేశాల ప్రకారం)

యమ్/యస్.శ్రీరామ్ చిట్స్ ప్రై లిమిటెడ్

డివిజనల్/సీనియర్ మేనేజర్

గుడివాడలో గెలిచేది నేనే..

-మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర - గుడివాడ : గుడివాడలో 20 సంవత్సరాల నుండి ఎమ్మెల్యేగా ఉన్నది నీవు, ఇక్కడ నీవు చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలుకు తెలపాలి, అంతే గానీ చంద్రబాబు, లోకేష్‌లు ఇతర ఏవ్వరు వచ్చిన నాదే అంటున్న కొడాలి నాని నీకు దమ్ము దైర్యం ఉంటే 2024లో గుడివాడలో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసేది నేనే నీకు దమ్ముంటే నాపై గెలవలని మాజీ ఎమ్మెలే రావి వెంకటేశ్వరరావు సవాల్ విసిరారు. మంగళవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రావి మాట్లాడుతూ కొడాలి నాని నిన్న అపోలో అసుపత్రిలో చిక్సిత్స చేయించుకన్న తర్వత అయన మాటాలు చూసుంటే నానికి కీడ్నీతో పాటు మైండ్‌కడా పోయినట్లుందని వ్యంగంగా వాఖ్యనిచ్చారు. నాని రాజకీయలోకి రాకముందు నీ అస్తి ఎంత ఇప్పడు నీ అస్తి ఎంతో చేప్పన 5వేల కోట్లు సొంపదించావు. అందుకు నీకు పోగరు పొరిగి నీ ఇష్టనుసరంగా మాట్లాడుతునవు. ఇక్కడకు ఎన్ఎఆర్ఐ వచ్చి టిడిపి అనుకులంగా పనిచేస్తే తప్పు ఎముంది. గుడివాడలో నీపై పోటి చేసేది నేనేన్నారు. గుడివాడలో శివుని రధం పేరుతో మట్టి, ఇసుకను అక్రమంగా అమ్ముకుంటునవన్నారు. 20 సం॥లు ఎమ్మెల్యే నీవల్ల ఎన్ని కుటుంబాలు రోడ్డున పడారో, ఎంత మంది నీ గెలుపు కోసం పని చేసి అర్థికంగా చితకిపోయి అత్మహత్యలుకు పాలైయిరు. గుడివాడ ప్రజలకు తెలసునన్నారు. నీవు నీ డైవర్‌తో గంజాయి వ్యపారం చేయించావు, నీకు మంత్రి పదవి ఇస్తే క్యాసీన్, పేకట క్లబ్ తీసుకు వచ్చిన ఘనత నీదేనన్నారు. నీవు అక్రమంగా సంపందిచిన డబ్బుతో ఓటుకి రూ10వేలు ఇచ్చి గెలవలను కుంట్టున్నావు. మేము కష్టపడిన సోమ్ముతో పోటి చేస్తునము. నీకు లాగ అక్రమ సంపదనతో పోటి చేయలేమన్నారు. నీవు చొక్కతో సహ విపుతనట్టునావు, నీకు గుడివాడ ప్రజలు చోక్కతో పాటు నిక్కరు కూడ తీసే రోజు దగ్గరలోనే ఉందన్నారు. గుడివాడ అభివృద్ధిపై బహిరంగా చర్చిందానికి వస్తే చూచుకుందమన్నారు. గుడివాడలో టిడిపి అభ్యర్థినేనే కష్టపడి సంపాందిచిన డబ్బుతో నేను పోటికి సిద్దంగా ఉన్నన్నారు. ఇప్పటికైన మైండ్ పోయిన మాటాలు మానీ పోటికి సిద్ధం కావాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణాధ్యక్షులు దింట్యాల రాంబాబు, తెలుగుయువత అధ్యక్షులు గోవాడ శివా, నాయకులు జెబీన్, నాగరాజు, ఆర్నేపల్లి పాండు, ముళ్ళపూడి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : మాజీ మంత్రి వర్యులు ఎంకే బేగ్ కుమారుడు ఎంఎస్ బేగ్ అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం అందజేశారు. మంగళవారం విజయవాడ 50వ డివిజన్‌లోని ఆలేటి వారి వీధి కొండప్రాంతంలో దీపావళి రోజున అగ్నిప్రమాదంలో దగ్ధమైన ఇంటిని ఆయన పరిశీలించారు. బాధిత కుటుంబాలను పరామర్శించి వారికీ మనో ధైర్యాన్ని చెప్పి తెలుగుదేశం పార్టీ మీకు ఎప్పుడు అండగా ఉంటుంది అని తెలియజేశారు. రూ.20వేలు నగదు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమం ఆ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కుప్పల గంగధర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు పార్సిపోగు రాజేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి కాళ్ళ ఈశ్వరరావు,. ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి మైలపల్లి రాజు తదితరలు పాల్గొన్నారు.

కృష్ణానదిలో దూకిన వివాహిత

విశాలాంధ్ర-విజయవాడ (క్రైమ్): కృష్ణానదిలో దూకి వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన మంగళవారం విజయవాడ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మల్లిఖార్జునపేటకు చెందిన ప్రవళిక(28) కాకినాడకు చెందిన వ్యక్తితో వివాహం జరిగింది. ఇద్దరికి మనస్పార్ధలు రావడంతో వీడిగా ఉంటున్నారు. భార్యభర్తల గోడవ విషయంలో మనస్థాపం చెందిన ప్రవళిక కృష్ణానదిలో దూకింది. అక్కడే ఉన్న ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు ఆమెను కాపాడారు. చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సురక్షితంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు విచారణ చేస్తున్నారు.

పదవీ విరమణ చేసిన హోంగార్డ్ కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-విజయవాడ (క్రైమ్): నగరంలో పనిచేస్తున్న హోంగార్డ్‌లలో ఎవరైనా మరణించిన లేక పదవీ విరమణ పొందిన వారికి ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా చేయడానికి నగరంలో పనిచేస్తున్న హోంగార్డులందరూ స్వచ్ఛందంగా వచ్చే వేతనం నుండి చనిపోయిన హోంగార్డ్ కుటుంబాలకు లేదా పదవీ విరమణ చేసిన వారికి ఆర్థిక ఆసరా కల్పిస్తున్న విషయం తెలిసిందే. ఈక్రమంలోనే ఈ సందర్భంగా నగర హోంగార్డ్ యూనిట్ విధులు నిర్వహిస్తూ తేదీన డి.కృపావతి పదవీ విరమణ చేశారు. వారి కుటుంబానికి ఆర్థిక సాయంగా రూ. 5 లక్షల చెక్కును ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ కార్యాలయంలో పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్ ఛార్జ్ అడ్మిన్ ఏడీసీపీ పి.వెంకటరత్నం, ఆర్ఐ కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రథమ చికిత్సతో ప్రాణదానం : డాక్టర్ సమరం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఆపదలో ఉన్నవారికి సకాలంలో ప్రథమచికిత్స చేసి ప్రాణదానం చేయవచ్చని ప్రముఖ వైద్య నిపుణులు, రెడ్‌క్రాస్ సోసైటీ జిల్లా ఛైర్మన్ డాక్టర్ జీ సమరం అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల జాతీయ సేవా పథకం, రెడ్‌క్రాస్ సోసైటీల సంయుక్త ఆధ్వర్యంలో ప్రథమచికిత్సపై శిక్షణా శిబిరాన్ని మంగళవారం ఆ కళాశాల ప్రాంగణంలో ప్రారంభించారు. ఈసందర్భంగా డాక్టర్ సమరం మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి సకాలంలో ప్రథమచికిత్సను అందిస్తే ఆ వ్యక్తి ప్రాణాపాయం నుంచి బయటపెట్టవచ్చన్నారు. ప్రథమచికిత్సను ప్రపంచంలో మొదటిసారిగా అస్మార్కు అనే జర్మన్ వైద్యుడు 1877వ సంవత్సరంలో 1877లో సెయింట్‌జాన్ అంబులెన్స్ అసోసియేషన్‌ను స్థాపించారన్నారు. ప్రథమచికిత్సలో సీపీఆర్‌కు చాలా ప్రముఖస్థానముందన్నారు. ఇటీవల గుండె సమస్యలతో ఆకస్మాతుగా పలువురు మరణిస్తున్నారన్నారు. వారికి వెంటనే సీపీఆర్‌ను నిర్వహించి సకాలంలో వైద్యుని వద్దకు తీసుకువెళ్తే వారు బతికాటానికి అవకాశముంటుందన్నారు. . సభకు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించగా, ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ప్రొగ్రామ్ ఆఫీసర్ వి శేషగిరిరావు, రెడ్‌క్రాస్ట్ సోసైటీ సభ్యులు మూర్తి, ఎన్ఎస్ఎస్‌ప్రొగ్రామ్ ఆఫీసర్లు ఎన్ సాంబశివరావు, డీ పవన్‌కుమార్, అధ్యాపకులు అలీబాషా తదితరులు పాల్గొన్నారు.

హిజ్రాల గొడవ...మైనర్ బలవన్మరణం

విశాలాంధ్ర-విజయవాడ (క్రైమ్): తీసుకున్న అప్పు తిరిగి చెల్లించలేదని హిజ్రాల గోడవతో ఓ మైనర్ బాలిక బలవన్మరణంకు పాల్పడినట్లు తెలిసింది. ఈ ఘటన విజయవాడ సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే బావాజీ పేటకు చెందిన దాసు, పద్మ దంపతులకు ఇద్దరు కుమార్తెలు. తల్లిదండ్రులు కూలీపనులు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. పెద్ద కుమార్తె ల్యాబ్ టెక్నాషీయల్‌లో పనిచేస్తుంది. చిన్న కుమార్తె తంబి అనురాధ(17) ఇంటర్మీడిట్ మొదటి సంవత్సరం చదువుతోంది. బాలిక తల్లిదండ్రులు హిజ్రాల వద్ద రూ.10వేల అప్పు తీసుకున్నారు. అప్పు తిరిగి చెల్లించలేదని హిజ్రాలు బాలిక ఇంటికి వద్ద గోడవ చేసినట్లు తెలిసింది. మనస్థాపం చెందిన బాలిక ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.ఈ మేరకు సత్యనారాయణ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ పరిజ్ఞానం పెంచేందుకే సైన్స్ ఎగ్జిబిషన్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : సృజనాత్మకతతో కూడిన శాస్త్రీయ పరిజ్ఞానం విద్యార్థుల మానసిక అభివృద్ధికి దోహదపడుతుందని, సైన్స్ ఎగ్జిబిషన్లు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్న సైన్స్ ఎగ్జిబిషన్‌లో భాగంగా విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను కలెక్టర్ మంగళవారం ప్రారంభించి విద్యార్థులు రూపొందించిన సైన్స్ పరికరాలను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథామిక స్థాయి నుండే విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించడంతో పాటు ఆహ్లాదకరమైన అనుభూతిని కల్పించడానికి సైన్స్ ఎగ్జిబిషన్లు ఎంతో దోహదపడుతాయన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు జిల్లా, మండల, రాష్ట్రా స్థాయిల్లో సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలను నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనపరచిన వారికి ప్రసంశా పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో నవంబర్ 22, 23 తేదిల్లో పాఠశాల స్థాయి, డిసెంబర్ 12, 13 తేదిల్లో మండల స్థాయి, జనవరి 27, 28 తేదిల్లో ఎకో ఫ్రెండ్లీ మెటీరియల్, హెల్త్ అండ్ క్లీన్‌నెస్, సాఫ్ట్‌వేర్ అండ్ యాప్స్, ఎన్విరాన్‌మెంట్ అండ్ క్లయిమెట్ చేంజస్, మాథమేటికల్ మోడలింగ్ అంశాలపై జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్నా మన్నారు. జిల్లా స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులు ఫిబ్రవరి 27, 28 తేదిల్లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లాకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని కల్పించి సరికొత్త ఆలోచనలతో సైన్స్ ఎగ్జిబిషన్లలో పాల్గొనేలా కృషి చేయాలన్నారు. సైన్స్ అండ్ టెక్నలజీపై ఆసక్తిని పెంచుకునేలా విద్యార్థులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులలో సృజనాత్మక ప్రతిభను వెలిక తీసేందుకు ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించే సైన్స్ ఎగ్జిబిషన్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు రూపొందించిన హ్యాండ్ మేడ్, మైక్రోస్కోప్, ఫైబర్ రూట్ సిస్టమ్, టాప్ రూట్ సిస్టమ్, మ్యాజిక్ నీడిల్, వాటర్ సేవర్, సైర్బింగ్ రోబో, స్మార్టు ఎయిర్‌కూలర్, ఎలక్ట్రానిక్ వెయిట్ లిఫ్టర్, త్రీడి ప్రింటర్‌లను తిలకించి వారిని వివరాలను అడిగి తెలుసుకున్నారు.

అనం తరం పదవ తరగతి విద్యార్థుల విద్యా ప్రణా మాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పాఠశాలల ఆవరణంలో ఆకు కూరలు, కూరగాయల మొక్క లను నాటి సంరక్షించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఇవో సీవీ.రేణుక, ఎంపీడీవో భార్గవి, ఎంఇవో వెంకటరత్నం, జిల్లా సైన్స్ అధికారి హుస్సేన్, స్థానిక సర్పంచ్ ఉయ్యూరు గోపాలరావు, ప్రధానోపాధ్యాయుడు ఎం.కమలాకరరావు, సైన్స్ టీచర్లు శ్యామెల్, డీవీ.రమణమ్మ, రాంబాబు, పంచాయతీ కార్యదర్శి కె.మురళిమోహన్ పాల్గొన్నారు.

'యూటీఎస్' మొబైల్ యాప్‌తో సులభంగా రైలు టిక్కెట్లు

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న చీఫ్ కమర్షియల్ మేనేజర్ సాంబశివరావు

విశాలాంధ్ర,విజయవాడ,(గాంధీనగర్) : ప్రయాణీకులలో "యుటిఎస్" మొబైల్ యాప్‌ను విస్తృతంగా ఉపయోగించే విధంగా ప్రోత్సహించాలని అలాగే ప్రధాన స్టేషన్లలో ఆటోమేటిక్ టిక్కెట్ వెండింగ్ మెషీన్ల (ఎటివిఎమ్‌లు) వినియోగాన్ని పెంచడానికి అధికారులు,సిబ్బంది కృషి చేయాలని సౌత్ సెంట్రల్ రైల్వే చీఫ్ కమర్షియల్ మేనేజర్ (సిసిఎమ్), ప్యాసింజర్ మార్కెటింగ్ (పిఎమ్)కె సాంబశివరావు సూచించారు."యుటిఎస్" మొబైల్ యాప్ విస్తృతం చేయటానికి తీసుకొవలిసిన చర్యలపై చర్చించేందుకు దక్షిణ మధ్య రైల్వే వాణిజ్య విభాగం మంగళవారం రాజమండ్రిలోని రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో యుటిఎస్ మొబైల్ యాప్-టికెటింగ్‌లో డిజిటల్ లావాదేవీలను విస్తృతం చేయడంపై దృష్టి సారించి 'ప్యాసింజర్ వ్యాపారం'పై సెమినార్‌ని నిర్వహించారు.ముందుగా మొబైల్ యాప్‌పై తీసుకోవాల్సిన చర్యలపై వివరణాత్మక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రయాణికులు క్యూ లైన్‌లో వేచి ఉండకుండా అన్‌రిజర్వ్‌డ్ రైల్వే టిక్కెట్‌లను పొందడానికి సులభమైన మార్గం "యుటిఎస్" యాప్ దీని ద్వారా అనేక ప్రయోజనాలు లభిస్తాయన్నారు.టిక్కెట్టులో డెబిట్/క్రెడిట్ కార్డులు,యుపిఐ ని ఉపయోగించి పిఒఎస్ మెషీన్‌ల ద్వారా డిజిటల్ చెల్లింపుల వాటాను పెంచాల్సిన అవసరాన్ని ఎంతైన ఉందని స్పష్టం చేశారు. యుటిఎస్‌ను స్వీకరించడం ద్వారా డిజిటల్ -నగదు రహిత లావాదేవీలను పెంచడం ద్వారా సిబ్బందిపై పని భారం తగ్గటంతో పాటు స్టేషనరీ ప్రింటింగ్‌పై ఒత్తిడి గణనీయంగా తగ్గుతుందన్నారు. టికెటింగ్‌లో యుటిఎస్ యాప్ వాటాను ఈ సంవత్సరాంతానికి 20%కి పెంచాలని,యుపిఐ ద్వారా నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించాలని సిబ్బందికి విజ్ఞప్తి చేశారు.టికెటింగ్‌లో డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించాలన్నారు. సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ రాంబాబు వావిలపల్లి మాట్లాడుతూ ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా స్టేషన్‌లలో "యుటిఎస్" యాప్,ఆటోమేటిక్ టిక్కెట్ వెండింగ్ మెషీన్‌ల వంటి సులువైన పద్ధతుల్లో టికెటింగ్ సులభంగా పొందటమే కాకుండా నూతన సాంకేతికతను ఉపయోగించుకొవచ్చు అన్నారు.ప్రయాణికుల్లో ఈ యాప్‌ను ప్రాచుర్యంలోకి తీసుకురావడం ద్వారా డివిజన్ వ్యాప్తంగా కొనుగోలు చేసే మొత్తం టికెట్లలో యూటీఎస్ టికెట్ల శాతాన్ని పెంచడంపై దృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు. ఈ సెమినార్‌లో డిసిఎమ్ పి.కిరణ్‌కుమార్,ఏసీఎం వి.రవివర్మ,డివిజన్‌లోని బుకింగ్ సూపర్‌వైజర్లు, కమర్షియల్ ఇన్‌స్పెక్టర్లు,టిక్కెట్ ఇన్‌స్పెక్టర్లు,రిజర్వేషన్ సూపర్‌వైజర్ల కేడర్‌లోని రైల్వే వాణిజ్య విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘించిన వారిపై రూ.34 వేల 310 జరిమానా

- కక్షిదారులకు కౌన్సిలింగ్ నిర్వహించిన న్యాయమూర్తి యు.రామ్మోహన్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలో పందులను నివారణకు కమీషనర్ ఆదేశాల మేరకు పందుల పెంపకం దారులపై మొబైల్ కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేసి జరిమానాలు విధించినట్లు నగర పాలక సంస్థ అధికారులు తెలిపారు. ప్రతి మంగళవారం జరిగే మొబైల్ కోర్టులో భాగంగా విజయవాడ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బుధవారం సర్కిల్-1 కార్యాలయంలో మొబైల్ కోర్టును నిర్వహించారు. మున్సిపల్ కార్పొరేషన్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై శానిటరీ ఇన్స్పెక్టర్లు 54 కేసులు నమోదు చేసి వారిని న్యాయమూర్తి ముందు హాజరుపర్చారు. ఆయా కేసుల్లో కేసులను విచారించిన న్యాయమూర్తి యు.రామ్మోహన్ ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్నవారు, పశువులను రోడ్లుపైకి వదిలి ప్రజలు, వాహన దారుల రాకపోకలకు ఇబ్బంది కలిగించటంతో పాటు పరిసరాలను అపరిశుభ్రం చేస్తున్న పసువుల యజమానులపై, రోడ్ల పైన చెత్త వేసిన వారిపై రూ.34 వేల 310 జరిమానాను విధించారు. మరోసారి ఈ విధంగా నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం న్యాయమూర్తి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలను అమలుచేయాల్సిన భాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్లాస్టిక్ రహిత నగరంగా మార్చేందుకు శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇనస్పెక్టర్లు, శానిటరీ సెక్రెటరీలు ప్రతిరోజు ఆయా డివిజన్లలో ప్లాస్టిక్ అమ్మే షాపులను తనిఖీ చేసి విధిగా ప్లాస్టిక్ బ్యాన్ అమలుచేయాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ -1 కె.టి.సుధాకర్, హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ సురేష్‌బాబు, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటరీ సెక్రెటరీలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగులకు ప్రొబేషన్ డిక్లేర్ చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : సచివాలయ ఉద్యోగులకు బదిలీలు కల్పించటంతో పాటు,2020వ సం..లో రెండోసారి ఉద్యోగాలు పొందిన సచివాలయ ఉద్యోగుల రెండు సంవత్సరాల సర్వీస్ పూర్తి అవుతున్న సందర్భంగా వారి ప్రొబేషన్ డిక్లేర్ చేయాలని గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి.జాని పాషా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం గాంధీనగర్‌లోని ఏపియస్టీఓస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యాలయంలో గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగుల బదిలీలకు సంభందించిన అంశం గురించి కీలకంగా ఉందని ఉద్యోగులు పడుతున్న ఇబ్బందులు మరోసారి ప్రభుత్వం దృషికి తీసుకువెళ్ళాలని నిర్ణయించామన్నారు.క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న సచివాలయ ఉద్యోగులకు కొంతమంది అధికారులు ఆకరణంగా సెలవులు మంజూరు విషయంలో ఇబ్బందులకు గురి చేస్తున్నారు సంఘం బలోపేతం కోసం క్షేత్ర స్థాయిలో అన్నీ కమిటీల నిర్మాణం పూర్తి చేయడంతో పాటు,సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలన్నారు.ఆదర్శవంతమైన సంఘం నిర్మాణంకోసం ఫెడరేషన్ లో ఏ స్థాయిలో నైనా మద్యం అలవాటు ఉన్న వారికి నాయకత్వంలో భాగస్వాములు చేయరాదనిలి కార్యనిర్వాహక కమిటీ ఏకగ్రీవంగా అమోదిస్తూ తీర్మానించడం చేశామన్నారు.విధి నిర్వహణలో భాగంగా మహిళా ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం మరియు సలహాల కోసం ప్రత్యేకంగా ఉమెన్స్ గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయడమైనది.వచ్చే సంక్రాతి నాటికి క్షేత్ర స్థాయి నుండి జిల్లా,రాష్ట్ర స్థాయి వరకు ప్రజాస్వామ్య పద్దతిలో ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించి కమిటీలు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించడం జరిగింది.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్.హరి,పి.వి.కిరణ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ యస్.కె.సుభాని,రాష్ట్ర కోశాధికారి బి.పుల్లారావు,సహాయ కార్యదర్శులు జి.గురవయ్య, పి.హనుమేష్,పీటర్ పాల్,సామియేల్,మనోహర్, కార్యనిర్వాహక కార్యదర్శి జి.నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-వత్సవాయి : మండలంలోని గోపినేనిపాలెం గ్రామం లో మంగళవారం కొమరగిరి ట్రస్ట్ మక్కపేట మరియు చిన్నవటపల్లి పిన్నమనేని సిద్దార్థ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గోపినేనిపాలెం మరియు పరిసర గ్రామాల నుండి దాదాపు 160 మంది వరకు వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు.

వారిలో 8 మందికి కంటి ఆపరేషన్‌కి రిఫర్ చేయగా వారిని ప్రత్యేకంగా హాస్పటల్ వారి బస్సులో ఆపరేషన్ నిమిత్తం పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు కొమరగిరి భరద్వాజ్, శ్రీ సాయి సెంచరీ స్కూల్ ప్రిన్సిపాల్ కొమరగిరి సవిత, పిన్నమనేని సిద్ధార్థ వైద్యశాల డాక్టర్లు భవిత, మానస, విద్య, పిఆర్ఓ రాఘవ, గోపినేనిపాలెం సచివాలయం సిబ్బంది హై స్కూల్ హెచ్ఎం కొండా మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్నల్ కంప్లెయింట్ కమిటీల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : మహిళలపై జరిగే వేదింపులు, లైగింక దాడుల నుంచి రక్షణ పొందే విదంగా ఇంటర్నల్ కంప్లెయింట్ కమిటీలు ఏర్పాటు చేసే విదంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అధికారులను ఆదేశించారు. లైంగిక వేదిపుల నివారణ చట్టం 2013లో భాగంగా జిల్లా స్థాయి కోర్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో స్త్రీ శిశు సంక్షేమం, పోలీసు, స్వచ్ఛంద సంస్థలు, సైకాలజిస్టులు, అద్వకేట్‌లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట ప్రకారం అంతర్గత, స్థానిక ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు చేసి మహిళలపై లైంగిక వేదింపులు, హత్యాచారాల నుంచి రక్షించాల్సి ఉందన్నారు. దీనిలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వం గుర్తింపు పొందిన సంస్థల్లో అంతర్గత, స్థానిక ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు చేయాలని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖాధికారులను ఆదేశించారు. అంతర్గత, స్థానిక ఫిర్యాదుల కమిటీ నిరంతరం కొనసాగే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని కళాశాలలు, పాఠశాలల్లో అంబాసిడర్లను నియమించి సమస్యలు ఎదురైతే తక్షణమే ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేసేలా నెల రోజుల్లో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. ప్రైవేటు కళాశాలల్లో సైకాలజిస్టులు, కౌన్సిలర్లుగా నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమాజంలో మహిళలు నిత్యం అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా వారు ఎవరికీ ఫిర్యాదు చేయాలనే దానిపై అవగాహన లేకపోవటం గుర్తించినట్లు తెలిపారు. ప్రతి కార్యాలయంలో రిసోర్స్ సెంటర్‌లు, కంప్లెయింట్ బాక్స్ ఏర్పాటు చేయటం వల్ల వేదింపులకు పాల్పడే వారిలో భయం కలుగుతుందన్నారు. ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులను వేదింపుల నుంచి రక్షణ కల్పించే విదంగా చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. కేర్ సెంటర్లపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని, సమావేశంలో నిర్ణయాలు 15 రోజుల్లో అమలు అయ్యేలా సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జేసీ నుపూర్ అజయ్, డీసీపీ వెంకటర్నతం, దిశా ఏసీపీ వీవీ.నాయుడు, ఐసీడీఎస్ పీడీ జీ.ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

మత్తుతో బతుకు దుర్భరం

విశాలాంధ్ర-విజయవాడ : మత్తు పదార్థాలు సేవించటం ద్వారా బ్రతుకు దుర్భరంగా మారుతుందని నవజీవన్ బాలభవన్ ప్రోగ్రామ్ మేనేజర్ గోళ్లమూడి శేఖర్‌బాబు అన్నారు. నవజీవన్ బాల భవన్ విజయవాడ వారి ఆధ్వర్యంలో అగిరిపల్లి లోని ఎంవీఆర్ అంగ్ వైవీఆర్ ప్రభుత్వ కళాశాల విద్యార్థినిలకు మత్తు పదార్థాల దుర్వినియోగం పై అవగాహనా కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అందమైన విలువైన జీవితాన్ని మత్తు పధార్ధాలతో దుర్భరం చేసుకోవద్దు అని, విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలు అనేవి ఎటువంటి పతనావస్థకి చేరుస్తాయో ముందుగానే అవగాహనతో తెలుసుకొని సక్రమమైన మార్గంలో జీవించాలని అన్నారు, ఈ చెడు వ్యసనాల ద్వారా ఎంతో మంది విద్యార్థులు వారి జీవితాలను పాడుచేసుకున్నారు అని, క్రమశిక్షణ కలిగి జీవించాలని సూచించారు. ఈ మత్తు పదార్థాల వ్యసనం నుండి బైటకు తీసుకురావడానికి డీ-ఎడిక్షన్ చికిత్స ద్వారా సాధారణస్థితికి తీసుకురావచ్చని తెలిపారు. చికిత్స అందించేందుకు 'నవజీవన్ బాల భవన్ సంస్థ వారు నూజివీడు లో బోస్కో డీ-ఎడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసిందన్నారు. ఇలాంటి సమస్యల తో ఉన్న విద్యార్థులకు ,యువతకు విజయవాడ పెజ్జోనిపేట లో ఏర్పాటు చేసిన "నీతోడు మానసిక వికాస కేంద్రాన్ని" ఉచితంగా సంప్రదించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమములో నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్స్ యం డి వసంతకుమారి, ఎఫ్ మమత, కళాశాల అధ్యాపకులు సి హెచ్ సుధాకర్, ఏ బేబీ కుమారి, ఇ దేవమని, వి విజయ, వై బాలకృష్ణ, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులపై సమీక్ష

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్ : విస్సన్నపేటలోని ప్రభుత్వ పాఠశా లల్లో జరుగుతున్న నాడు-నేడు పనులపై మంగళవారం విస్సన్న పేటలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి విద్యా లయంలో సదుపాయాల కల్పన, నాణ్యమైన విద్యాబోధన లక్ష్యంగా పనిచేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రస్తుతం పథకంలో భాగంగా చేపట్టిన పనులను వేగవంతం చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సమావేశంలో ఎంపీపీ పి.మెర్సీ వనజాక్షి, ఎంపీడీఓ ఎస్.వెంకటరమణ, ఎమ్మీవో సీహెచ్.రామకృష్ణ, వెలుగు ఏపీఎం బి.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ

విశాలాంధ్ర-కంచికచర్ల : మండల కేంద్రమైన కంచికచర్ల లో మంగళవారం వృద్ధులకు ఉచితంగా దుప్పట్లతోపాటు చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టిన రిటైర్డ టీచర్ నంద్రు వీరయ్య స్వర్గీయ నంద్రు సరళకుమారి w/o సురేష్ 22 వర్ధంతిని పురస్కరించుకొని తన మామ అయిన సీనియర్ సిటిజన్ రిటైర్డ్ అధ్యాపకులు నంద్రు వీరయ్య కృపమ్మ దంపతుల చేతులమీదుగా స్థానిక హనుమాన్ పెట నందు గల స్వగృహంనందు మంగళవారం 33 మంది పేదమహిళలకు దుప్పట్లతో పాటు చీరలు ఉచితంగా పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగినది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు కే లక్ష్మీనారాయణ గొర్రెపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కొత్త మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పరిశీలన

విశాలాంధ్ర, గంపలగూడెం : గంపలగూడెం మండలం కనుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంపీడీవో ఎర్రమల పిచ్చిరెడ్డి, మండల తాసిల్దార్ జిట్టా బాలకృష్ణారెడ్డి లు సందర్శించి కొత్త మెనూ మధ్యాహ్నం భోజన పథకాన్ని పరిశీలించారు. నాడు నేడు రెండో దశ స్కూల్ అభివృద్ధి పనుల్లో భాగంగా జరుగుతున్న మరుగుదొడ్ల నిర్మాణం, ఫ్లోరింగ్ వర్క్, మేజర్ మైనర్ పనుల పురోగతిని పరిశీలించారు.

ప్రయాణికుల ఆనంద వారోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-తిరువూరు: రాష్ట ప్రజా రవాణా సంస్థ (ఆర్టీసీ) తిరువూరు డిపోలో ప్రయాణీకుల ఆనందం వారోత్సవాలను డీఎం వేణు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ బస్సుల్లో పరిశుభ్రంగా ఉంచడంతో పాటు మంచి రన్నింగ్ కండిషన్లో ఉంటే ప్రయాణికులు సంతృప్తి చెందుతారన్నారు. డ్రైవర్లు, కండక్టర్లు ప్రయాణికుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ప్రయాణికులను సకాలంలో వారివారి గమ్యస్థానాలకు చేర్చడం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేసేందుకు ప్రయాణికులు ఆసక్తి చూపిస్తారని ఆయన సూచించారు. ఈనెల 27 వరకు జరిగే వారోత్సవాలను విజయవంతం చేయడంలో కార్మికులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడీసీ సోమ శేఖర్, ఏ ఇ మెకానికల్ మల్లేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

రూ.1.93 లక్షల ఆదాయం..

విశాలాంధ్ర-కంచికచర్ల : కంచికచర్ల జిల్లా పరిషత్ షాపింగ్ కాంప్లెక్స్ కు మంగళవారం నిర్వహించిన బహిరంగ వేలం లో 1.93 లక్షలకు ఆదాయం వచ్చినట్లు పంచాయతీ రాజ్ అధికారులు తెలిపారు. స్థానిక బస్టాండ్ సమీపంలో జాతీయ రహదారి పక్కన గల జిల్లా పరిషత్ కు చెందిన 6 షాపులకు మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించారు. జిల్లా పరిషత్ సీఈఓ ఆదేశాల మేరకు పంచాయతీ రాజ్ నందిగామ డీఈ యం. శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఇన్చార్జి ఎంపీడీవో కె. బాల శంకరరావు షాపులకు వేలం నిర్వహించారు. షాపులు దక్కించుకునేందుకు వ్యాపారులు పోటీ పడటంతో నిర్ణయించిన ధర కంటే ఎక్కువ అద్దె చెల్లించేవిధంగా వేలంలో షాపులు దక్కించుకున్నారు. జిల్లా పరిషత్ కు చెందిన 6 షాపులకు గాను 1 నెంబర్ షాపు నెలకు 53 వేలకు, రెండు, మూడు నెంబర్ షాపులు ఒక్కొక్కటి 29 వేలకు, 4 వ నెంబరు షాపు 60 వేల రూపాయలకు కు పాడి షాపులను దక్కించుకున్నారు. పై అంతస్థులో నిర్మించిన 5 వ నెంబరు షాపు 12 వేలు, 6 వ నెంబరు షాపు రు. 10100 దక్కించుకున్నారు. మొత్తం 6 షాపులకు గాను నెలకు 1.93,100 ఆదాయం వస్తున్నట్లు వేలం అధికారి బాల శంకరరావు తెలిపారు. వేలం పాటలో షాపులు దక్కించుకున్న వారి వివరాలను జిల్లా పరిషత్ సీఈఓ కు పంపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ రవి కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

కృష్ణాజిల్లా షూటింగ్ బాల్ జట్టుకు అభినందనలు

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : ఈనెల 18, 19 తేదీలలో ఎన్టీఆర్ జిల్లాలోని నున్న వికాస్ కళాశాలలో జరిగిన 5వ రాష్ట్రస్థాయి జూనియర్స్ షూటింగ్ బాల్ పోటీలలో కృష్ణాజిల్లా బాలుర జట్టు ద్వితీయ స్థానం సాధించింది. ఈ సందర్భంగా వీరవల్లి గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ద్వితీయ స్థానం సాధించిన బాలుర జట్టుకు స్థానిక శాసన సభ్యులు వల్లభనేని వంశీమోహన్ అభినందించారు. మున్ముందు జరిగే షూటింగ్‌బాల్ పోటీలలో చక్కటి ప్రదర్శనతో విజేత లుగా నిలవాలని అకాంక్షించారు. ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రోత్సహిస్తామని తెలియచేసారు. జట్టు విజయానికి కృషి చేసిన జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి జి.విజయ్‌కుమార్‌ని వ్యాయామ ఉపాధ్యాయులు అశోక్‌కుమార్, భాగ్యరాజ్, శ్రావణిలను ప్రత్యేకంగా అభినందించారు.